క్లుప్తంగా

భవానీస్వాముల పూజల్లో జెడ్పీ చైర్‌పర్సన్

సోంపేట: పొత్తంగి గ్రామంలో బుధవారం నిర్వహించిన భవానీస్వాముల పూజలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోంపేట ఎంపీపీ నిమ్మన దాస్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం ఉన్నారు.

పీఎంఏవై ఇళ్లను వెంటనే పూర్తి చేయాలి

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2019–24లో అర్హులైన పేదలకు అందించిన ఇళ్లు వివిధ దశలలో నిలిచిపోవడంతో వాటిని వెంటనే పూర్తి చేయాలని సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరి మల్లేశ్వర రావు తెలిపారు. ఇళ్ల నిర్మాణంపై బుధవారం అవగాహన కల్పించి మాట్లాడారు.

డిజిటల్ బుక్ ఆవిష్కరణ రేపు

వజ్రపుకొత్తూరు రూరల్: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల మూడో తేదీన కాశీబుగ్గలోని ప్రగతి భవన్ వద్ద డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించనున్నట్టు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన కమిటీల నిర్మాణంపై అవగాహన, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరు కావాలని కోరారు.

ఆహ్వాన కబడ్డీ పోటీలు ప్రారంభం

వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామంలో నియోజకవర్గస్థాయి ఆహ్వాన కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ దున్న రత్నం పోటీలను ప్రారంభించి మాట్లాడారు. మొత్తం 32 జట్లు తలపడుతున్నాయి. కార్యక్రమంలో నాయకులు దున్న బాలరాజు, మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు, ఉప సర్పంచ్ కారాడ గిరిబాబు, డి.డిల్లీరావు, పెంటారావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

వజ్రపుకొత్తూరు: ఆరోగ్యవంతమైన సమాజానికి ఆధ్యాత్మిక చింతన అవరమని ఆచార్య శివయోగేంద్ర స్వామీజీ అన్నారు. పెద్దమురహరిపురం గ్రామంలోని అమ్మవారి ఆలయం వద్ద భగవద్గీత తత్త్వ బోధ అనే అంశంపై ప్రవచన కార్యక్రమం బుధవారం చేపట్టారు. నిరంతరం పరమాత్ముని సేవలో తరించాలని, రాగ, ద్వేషాలు వీడి ముక్తి మార్గం వైపు పయనించాలన్నారు. స్థానిక సర్పంచ్ గౌరకల వసంతరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సభ్యుడు గర్తం దానేసు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు ఆర్థిక సాయం



సాయాన్ని అందజేస్తున్న సొసైటీ సభ్యులు

వజ్రపుకొత్తూరు: చిన్నపల్లివూరు గ్రామానికి చెందిన గర్తం పూజ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆమె ఉన్నత చదువు కోసం ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు అండగా నిలిచారు. 30 వేల రూపాయలను సేకరించి పూజకు బుధవారం అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో బత్తిన తరుపతి, శాంతి, హరీష్, రాహుల్, చలపతి, క్రిష్ణవేణి, గోవిందరావు, తిరుపతిరావు ఉన్నారు.

వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

పలాస: వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని, పీపీపీ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల పేదలకు వైద్యం దూరం చేయడమే అవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాలను తెచ్చి వాటిలో కొన్ని ప్రారంభించారని, తరగతులు కూడా జరుగుతున్నాయన్నారు. మిగతావి కూడా నిర్మాణాలు పూర్తవుతున్నాయన్నారు. ఇప్పుడు వాటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వారికి లాభం చేకూర్చడమేనన్నారు. రాజ్యాంగం ప్రకారం విద్య, వైద్యం పేదలకు అందించాలన్నది ప్రభుత్వాల లక్ష్యం కావాలని చెప్పారు.

ఆధ్యాత్మిక శోభ



ఇచ్ఛాపురం రూరల్: తులసిగాంలో దుర్గామాత అవతారంలో వైదేహిమాత



సోంపేట: మహిషాసుర మర్దినిగా సోంపేట సోమపోలమాంబదేవి



కవిటి: పొందూరుపుట్టుగలో శాకాంబరీ దేవిగా శ్యామలమ్మ అమ్మవారు



ఇచ్ఛాపురం: సిద్ధిధాత్రిగా స్వేచ్ఛావతి అమ్మవారు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఊరూరా ఆధ్యాత్మికశోభ నెలకుంది. తెల్లవారుజాము నుంచే దుర్గా మండపాలు, ఆలయాలకు భక్తులు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనం ఇచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



కవిటి: పొందూరుపుట్టుగలో శాకాంబరీ దేవిగా శ్యామలమ్మ అమ్మవారు



నందిగాం: దుర్గా మండపంలో అమ్మవారికి 151 వంటకాలు నైవేద్యం నివేదన

నీటిసరఫరా, పారిశుద్ధ్యం బాధ్యత అధికారులదే

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కవిటి: గ్రామీణ ప్రాంతాలకు పరిశుభ్రమైన మంచి నీరు, పటిష్టమైన పారిశుద్ధ్య కల్పన బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కవిటి మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయిలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించి మాట్లాడారు. ముందుగా ఉద్దానం మంచినీటి సరఫరాపై సమీక్షించారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై మాట్లాడారు. అన్ని మండలాల్లో ప్రతీ వారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్‌లో వందకు పైగా రెవెన్యూశాఖపై ఫిర్యాదులు అందుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మంచినీరు, శానిటేషన్‌పై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయంటూ అధికారుల విధుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖలో వ్యవస్థ నిర్వహణను మెగా కంపెనీ వారికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించిన అనంతరం మంచినీటి సమస్యలు అధికమయ్యాయని అన్నారు. సోంపేటలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. సోంపేటలో పారిశుద్ధ్య సమస్య ఉందని సంబంధిత అధికారులు అక్కడ ఉంటే తాను వచ్చి సమస్య ఎక్కడ ఉందో చూపిస్తానని అధికారులకు సూచించారు. ఇచ్ఛాపురం మండలం మండపల్లి పంచాయతీకి సంబంధించి ఎన్నిసార్లు ఎంక్వయిరీ చేస్తారని ఎమ్మెల్యే అశోక్ డీపీవో భారతిని ప్రశ్నించారు. మొదటిసారి విచారణ జరిగిన అనంతరం పిటిషనర్ అఫ్డేషన్ చేశారని తిరిగి రెండోసారి ఎంక్వయిరీ చేయించడం జరిగిందని డీపీవో వివరించారు. సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దు చేస్తే రూ. 38 లక్షలు ఎలా డ్రా చేశారని ప్రశ్నించారు. డీపీవోతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే అశోక్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కృష్ణ అనే సెక్రటరీకి ఈవోపీఆర్డీగా బాధ్యతలు ఇచ్చి రూ. 38 లక్షలు డ్రా చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బల్లిపుట్టుగలో పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే కవిటిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0పై చైతన్య ర్యాలీలో పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రం పరిశీలన

సోంపేట: సోంపేట పట్టణంలోని డయాలసిస్ కేంద్రంలోని సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఎమ్మెల్యే బి.అశోక్ కోరారు. సోంపేట సామాజిక ఆస్పత్రి, డయాలసిస్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. రోగులు విశ్రాంతి తీసుకోవడానికి భవనం లేదని, రహదారి సదుపాయం లేదని, విద్యుత్ దీపాల సమస్య ఉందని, డయాలసిస్ కేంద్రం వద్ద వర్షపునీరు నిల్వ ఉంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక ఆస్పత్రిలో మత్తు డాక్టర్ లేక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు, సామాజిక ఆస్పత్రి సూపరిండెంట్ వెంకటేష్, వైద్యులు జోగి నాయుడు, ప్రదీప్ ఉన్నారు.

ఆత్మీయ కలయిక



ఆత్మీయ కలయికలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

నందిగాం: హరిదాసుపురంలోని విద్యాభారతి కాన్వెంట్‌లో 1999–2000 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత పాఠశాల ప్రాంగణంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నాటి పాఠశాల ఉపాధ్యాయులు కణితి వెంకటరావు, కణితి ఆదినారాయణ, కవిటి చంద్రశేఖర్, భీమారావు, గోవింద్ తదితరులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఆ నాటి జ్ఞాపకాలను వారంతా నెమరు వేసుకున్నారు. పూర్వవిద్యార్థులైన పలాసలో ప్రముఖ దంత వైద్యులు మెట్ట లక్ష్మీనారాయణ, క్రాంతికుమార్, శ్రావణి, రాజేష్, సింహాచలం, రామక్రిష్ణ, ప్రశాంతి కుమారి, నాగలక్ష్మి, కుమారస్వామి పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేత ఇచ్ఛాపురం



విజేతలతో పోటీల నిర్వాహకులు

పలాస: గ్రీన్ ఆర్మీ, రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో పలాస రైల్వే గ్రౌండ్‌లో కొద్దిరోజులుగా నిర్వహించిన అండర్–12 అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. పది జట్లు తలపడగా.. విజేతగా ఇచ్ఛాపురం జట్టు నిలిచింది. బెస్ట్ బౌలర్‌గా సాత్విక్, బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా నిఖిల్, మ్యాచ్‌ఆఫ్‌ది సిరీస్‌గా సాయి నిలిచారు. వీరికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ నాయకుడు సిర్ల రాజశేఖర్, పి.వి.వి.ఎస్.రావు, రవి చౌదరి, దువ్వాడ విక్రమ రామారావు, కోచ్‌లు జగదీష్, గోపి, మల్లికార్జునరావు, లక్ష్మీనారాయణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్



డిజిటల్ బుక్ పోస్టర్ల ఆవిష్కరణలో నాయకులు

సంతబొమ్మాళి: అన్యాయానికి గురవుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అండగా డిజిటల్ బుక్ ఉంటుందని పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కెల్లి జగన్నాయకులు అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళిలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన డిజిటల్ బుక్‌తో అన్యాయానికి గురవుతున్న వారిలో మనోధైర్యాన్ని పెంపొందిసుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా మెహన్‌రెడ్డి, నాయకులు జీరు బాబూరావు, అట్టాడ అప్పలనాయుడు, నక్కిట్ల నరేష్, కొన్న శ్రీరాములు, కళింగపట్నం నాగరాజు, మల్ల రాజు, రొయ్య ఆనంద్, గాయత్రి మల్లేషు, వెంకటరావు, అట్టాడ మోహన్, రాము, దేవుడు ఉన్నారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన



పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి: టెక్కలి జగతిమెట్ట సమీపంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ కోసం మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం టెక్కలి మండలం బన్నువాడ గ్రామంలో వివిధ రకాల పింఛన్లు అందజేశారు. జీఎస్టీ 2.0 పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈ–క్రాప్ నమోదుకు 20 రోజులు గడువు పెంచినట్లు పేర్కొన్నారు. త్వరలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. పంటకు ఎంత మేరకు యూరియా అవసరమో దానికి తగ్గట్టుగా రైతులకు అందజేస్తామన్నారు. రైతులంతా నానో యూరియాను వాడాలని సూచించారు. టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బి.శేషగిరి, వ్యవసాయశాఖ జేడీ త్రినాథరావు, నాయకులు ఎల్.ఎల్.నాయుడు, ఎం.దమయంతి, ఎం.సుందరమ్మ, ఎం.రాము, పి.చంద్రశేఖర్, కె.లవకుమార్, హెచ్.రామకృష్ణ, కె.కామేష్, డి.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్సీ ప్రశ్నించిన తీరు అభినందనీయం



మాట్లాడుతున్న కంచిలి మండల వైఎస్సార్‌సిపి నాయకులు

కంచిలి: ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి ప్రధానమైన నాలుగు సమస్యలను ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం అభినందనీయమని కంచిలి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్దానం వాటర్ స్కీంలో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వర్తిస్తున్న చిరుద్యోగుల తొలగింపు, నియోజకవర్గంలోని ప్రధాన నీటివనరుల సమస్యను, ఇచ్ఛాపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని, ఆస్పత్రుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాసనమండలిలో ఎమ్మెల్సీ ప్రస్తావించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే 12 సంవత్సరాలుగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా బెందాళం అశోక్ కనీసం 12 సార్లు కూడా నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారా అని ప్రశ్నించారు. విలేకర్ల సమావేశంలో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ లడ్డు కేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తలగాన తిరుపతిరావు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవోగా సంతోష్

నందిగాం: నందిగాం ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవోగా దిమ్మిడిజోల పంచాయతీ కార్యదర్శి కుప్పిలి సంతోష్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన టి.రాజారావు పదోన్నతిపై ఎంపీడీవోగా విజయనగరం జిల్లా వంగర మండలానికి బదిలీపై వెళ్లారు.

రంగుమారిన వరిచేను పరిశీలన

కంచిలి: ఖరీఫ్ సీజన్‌లో ఆలస్యంగా వరినాట్లు వేసిన కంచిలి మండల రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఇప్పిలి క్రిష్ణారావు ఆరోపించారు. ఈ మేరకు కేసరపడ, ఎక్కల, బెల్లుపడ పంచాయతీల పరిధిలో బుధవారం పర్యటించి వరిచేలను పరిశీలించారు.

అవగాహనతోనే హెచ్ఐవీ నిర్మూలన

ఇచ్ఛాపురం: అవగాహనతోనే హెచ్ఐవీ నిర్మూలన సాధ్యమని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి వైద్యాధికారి పి.దేవేంద్రరెడ్డి అన్నారు. స్థానిక సీహెచ్‌సీలో వైసీబీ ట్రక్కర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఐఈసీ స్టాల్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యులు అనూష, శిల్ప, రమేష్‌నాయుడు, ఐసీటీసీ కౌన్సిలర్ రాజశేఖర్, సిబ్బంది మోహన్, వెంకట్‌రాజు, హెల్త్‌ఎడ్యుకేషన్ రవి, హాసన్, రాజేష్ పాల్గొన్నారు.